ప్రీమియం చెల్లించండి

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న డ్రైవర్స్ యూనియన్ నేతలు

బంజారాహిల్స్,డిసెంబర్ 12: తెలంగాణ రాష్ట్రంలో ఆటో డ్రైవర్లతో పాటు ట్రాన్స్‌పోర్ట్, నాన్ ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్ల కోసం గత ప్రభుత్వంలో ప్రారంభించిన ప్రమాద బీమా పథకానికి సంబంధించిన ప్రీమియం చెల్లించి పథకాన్ని కొనసాగేలా చూడాలని ఐఎన్‌టీయూసీతో పాటు ఇతర ఆటో డ్రైవర్ల సంఘాల ప్రతినిధులు గురువారం రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రమాద బీమాకు చెందిన ప్రీమియం గడువు ముగిసిపోవడంతో బీమా సదుపాయం నిలిచిపోయిందని, మూడునెలలుగా ఎవరైనా డ్రైవర్లు మృతి చెందితే బీమా అందడం లేదని వారు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీమా మొత్తాన్ని రూ.10లక్షలకు పెంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ యూనియన్ల నేతలు ఎస్.నరసింహారెడ్డి, దయ్యాల దాసు, గోదా మల్లేష్ గౌడ్, దయానంద్, వెంకటనర్సు తదితరులు పాల్గొన్నారు.

యూజీసీ నెట్ పేపర్ -1 పరీక్షకు ఉచిత శిక్షణ

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ హ్యూమన్ క్యాపిటల్ డెవలప్‌మెంట్ సెంటర్ (హెచ్‌సీడీసీ) ఆధ్వర్యంలో యూజీసీ నెట్ పేపర్- 1 పరీక్షకు ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. సీఎఫ్‌ఆర్‌డీ భవనంలోని ఈ క్లాస్ రూంలో నిర్వహించిన శిక్షణ ప్రారంభోత్సవంలో హెచ్‌సీడీసీ డైరెక్టర్ ప్రొఫెసర్ సీవీ రంజని, కోఆర్డినేటర్ డాక్టర్ పి. మురళీధర్‌రెడ్డి, ఓయూ సివిల్స్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ కొండా నాగేశ్వర్ రావు మాట్లాడుతూ .. నెట్ పరీక్షకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఈ శిక్షణ ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. విద్యార్థుల విద్యాప్రమాణాలను మెరుగుపరచడం తోపాటు వారి లక్ష్యాలను సాధించేందుకు ఉపయోగపడుతుందన్నారు. శిక్షణకు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

పెరిగిన ఆస్తిపన్ను లక్ష్యం

యూసుఫ్‌గూడ సర్కిల్‌లో రూ.33 కోట్ల నుంచి 140 కోట్లకు పెరిగిన డిమాండ్

ఇప్పటికి వసూలైంది సుమారు రూ.19 కోట్లు

జూబ్లీహిల్స్,డిసెంబర్ 12 : ఐదేండ్ల క్రితంనాటి చిన్నపాటి నివాస గృహాలు ఇప్పుడు బహుళ అంతస్తులుగా దర్శనమిస్తున్నాయి. పదేండ్ల నాటి చిన్నపాటి భవనాలు పది అంతస్తులకు ఎదిగిపోయాయి. అయితే వీటిలో అనుమతిలేని భవనాలు కూడా కొన్ని ఉండడంతో నగరపాలక సంస్థకు ఆదాయం అంతంత మాత్రంగానే వస్తుందన్న విమర్శలున్నాయి. క్షేత్రస్థాయిలో ఆస్తిపన్ను మదింపు సక్రమంగా జరుగకపోవడంతో జీహెచ్‌ఎంసీ ఆదాయానికి భారీగా గండి పడుతోందన్న వాదన ఉంది. కాగా ఆస్తిపన్ను వాస్తవ రూపాన్ని గుర్తించేందుకు బల్దియాలో చేస్తున్న ప్రయోగాల కారణంగా యూసుఫ్‌గూడ సర్కిల్‌లో ఈ ఏడాది ఆస్తిపన్ను లక్ష్యం ఆకాశానికి ఎగబాకింది. జీహెచ్‌ఎంసీ 19వ సర్కిల్ ఆస్తిపన్ను గతేడాది రూ.33 కోట్లు ఉండగా.. ఈ ఏడాది డిమాండ్ అమాంతం రూ.140 కోట్లకు పెరిగింది. అయితే గతేడాది (2023-24) లో ఆస్తిపన్ను 100 శాతం వసూలైంది. కాగా ఇటీవల జీహెచ్‌ఎంసీలో చేస్తున్న జియోగ్రాఫికల్ ఇన్వర్మేషన్ సిస్టం (జీఐఎస్) సర్వేతో ఆస్తిపన్ను డిమాండ్ ఒక్కసారిగా 120 శాతానికి పెరిగిపోయింది. మూడు దశల్లో చేపడుతున్న ఈ ప్రక్రియలో ఇటీవల డ్రోన్ సర్వే పూర్తైన నేపథ్యంలో ఆస్తిపన్ను డిమాండ్ భారీగా పెరిగిపోయి ఉండొచ్చు అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

మందగించిన ఆస్తిపన్ను వసూలు..

జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో చేపడుతున్న సమగ్ర సర్వే, డేటా ఎంట్రీ ప్రక్రియ కారణంగా ఆస్తిపన్ను వసూలు మందగించింది. వాస్తవానికి ఈ నెలాఖరు వరకు ఆస్తిపన్ను వసూలుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాల్సి ఉంటుంది. ఈ ఏడాది ఆస్తిపన్ను చెల్లించని వారికి జూలై నుంచి అర్ధభాగంపై 2 శాతం వడ్డీ పడుతుండగా.. డిసెంబర్ 31 నుంచి మొత్తం ఆస్తిపన్నుపై 2 శాతం వడ్డీ జమకానుంది. అయితే వడ్డీ లేకుండా ఆస్తిపన్ను చెల్లించి లబ్ధి పొందేలా అవగాహన కల్పిస్తూ ప్రాపర్టీ ట్యాక్స్ వసూలు చేయాల్సి ఉంటుంది.

కాగా ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వే, డేటా ఎంట్రీ, ఓటరు స్పెషల్ డ్రైవ్‌ల వంటి అదనపు విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది ఒక్కసారిగా ఆస్తిపన్ను లక్ష్యం భారీగా పెరగడంతో అయోమయానికి గురైన పరిస్థితి నెలకొంది. ఈ ఏడాది (2024-25) ఆస్తి పన్ను వసూలుకు మార్చి 31 తో గడువు ముగియనుండగా సర్కిల్ పరిధిలో యూసుఫ్‌గూడ, వెంగళరావునగర్, రహ్మత్‌నగర్, ఎర్రగడ్డ, బోరబండ వార్డులలోని 9 డాకెట్స్‌లో స్పెషల్ డ్రైవ్ చేపట్టేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

యూసుఫ్‌గూడలోని జీహెచ్‌ఎంసీ కార్యాలయం

ఇప్పటి వరకు వసూలైంది

సుమారు రూ.19 కోట్లు

జీహెచ్‌ఎంసీ 19వ సర్కిల్‌లో ఇప్పటివరకు సుమారు రూ.19 కోట్లు ఆస్తిపన్ను వసూలైంది. గతేడాది ఉన్న లక్ష్యానికి అనుగుణంగా ఆస్తిపన్ను వసూలు చేపడుతున్నాం. ఈ ఏడాది రూ.140 కోట్ల ఆస్తిపన్ను లక్ష్యం సాంకేతిక కారణాలతో పెరిగి ఉండొచ్చని భావిస్తున్నాం. ఆస్తిపన్ను భారీగా పెరిగిన విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదించాం.

- జాకియా సుల్తానా, డిప్యూటీ కమిషనర్, యూసుఫ్‌గూడ, సర్కిల్ 19

గ్రాండ్ క్రిస్మస్‌ను గ్రాండ్‌గా నిర్వహించాలి

పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

ఎస్‌పీఆర్ హిల్స్ గ్రౌండ్‌లో పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

జూబ్లీహిల్స్,డిసెంబర్ 12 : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలను గ్రాండ్‌గా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆదేశించారు. గురువారం రహ్మత్‌నగర్ డివిజన్ ఎస్‌పీఆర్ హిల్స్ గ్రౌండ్‌లో ఈనెల 14 న నిర్వహించనున్న గ్రాండ్ క్రిస్మస్ వేడుకల పనులను జూబ్లీహిల్స్ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య విజయ్, యూసుఫ్‌గూడ కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రెండురోజుల్లో తాత్కాలిక షెడ్లు తొలగించాలి

హెచ్‌ఎండీఏ స్వాధీనం చేసుకున్న భూమిలో నిర్మాణాలను పరిశీలిస్తున్న ఓఆర్ఆర్ మేనేజర్ ప్రేమ్‌కుమార్, తదితరులు

ఓఆర్ఆర్ మేనేజర్ ప్రేమ్‌కుమార్

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 12 : హెంఎండీఏ స్వాధీనం చేసుకున్న భూమిలో ఏర్పాటు చేసిన తాత్కాలిక నిర్మాణాలను రెండు రోజుల్లో తొలగించాలని ఓఆర్ఆర్(ఔటర్ రింగ్‌రోడ్డు) మేనేజర్ ప్రేమ్‌కుమార్ సూచించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు బ్రిడ్జి మధ్యలో ఉన్న భూమిని గతంలో ఔటర్ రింగ్‌రోడ్డు కోసం భూములను స్వాధీనం చేసుకున్న సమయంలో అక్కడ ఉన్న భూమిని స్వాధీనం చేసుకున్నారు. కాని ఈ భూమిలో పట్టాదారుడు తాత్కాలిక నిర్మాణాలు ఏర్పాటు చేశాడు. గత శనివారం హెచ్‌ఎండీఏ డిప్యూటీ కలెక్టర్ షర్మిల ఆధ్వర్యంలో కూల్చివేతలు చేసిన విషయం తెలిసిందే. రెండు రోజుల్లో ఇక్కడ ఉన్న తాత్కాలిక నిర్మాణాలు, ఇసుక డంపింగ్‌ను తొలగించాలని గురువారం వారికి సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ..భూ యజమాని భీమార్జున్‌రెడ్డి తప్ప మిగితా వారికి నష్టపరిహారం ఇచ్చిన్నట్లు పేర్కొన్నారు. నష్టపరిహారం తీసుకున్నవారు కూడా హోర్డింగ్ బోర్డులు ఏర్పాటు చేశారు. వాటిని తక్షణమే తొలగించాలని స్థానిక అధికారులను ఆదేశించారు. భీమార్జున్‌రెడ్డి హెచ్‌ఎండీఏ కార్యాలయంలోనికి వెళ్లి వారి సమస్యలను చెప్పుకోవాలని సూచించారు. స్థానిక మున్సిపల్, రెవెన్యూ అధికారులు ఇక్కడ ఉన్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలన్నారు.

ఎంఎంఎస్ పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 12: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని మాస్టర్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ (ఎంఎంఎస్) కోర్సు పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఎంఎస్ రెండో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను వచ్చే నెల 3 నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవాలన్నారు.

రేపు శ్రీశ్రీ రాధా గోవింద రథయాత్ర

మణికొండ, డిసెంబర్ 12: భారతదేశపు సుసంపన్నమైన సంస్కృతి, సంప్రదాయాలు, ఉత్కృష్టమైన వారసత్వాలను కాపాడుకోవడానికి, ప్రోత్సహించడానికి హరే కృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో ఈ నెల 14న శ్రీశ్రీ రాధా గోవింద రథయాత్రను నిర్వహిస్తున్నట్లు హరే కృష్ణ మూవ్‌మెంట్ హైదరాబాద్ అధ్యక్షులు, అక్షయ పాత్ర ప్రాంతీయ అధ్యక్షుడు శ్రీమాన్ సత్య గౌరచంద్ర దాస్ ప్రభుజీ తెలిపారు. ఈ మేరకు గురువారం రథయాత్రకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశ్రీ రాధా గోవిందుల రథయాత్ర గండిపేట్ లోని శ్రీ కృష్ణ గో సేవా మండల్ గోశాల ప్రధాన రహదారి వై జంక్షన్ నుంచి నార్సింగిలోని హరే కృష్ణ హెరిటేజ్ టవర్ వరకు కొనసాగుతుందన్నారు. ఈ రథయాత్ర కార్యక్రమం చెన్నై హరే కృష్ణ మూవ్‌మెంట్ అధ్యక్షులు స్టోక కృష్ణ మహరాజ్ సమక్షంలో నిర్వహిస్తున్నామన్నారు. సాయంత్రం 4 గంటలకు హెరిటేజ్ టవర్‌లో రథయాత్ర సాంస్కృతిక కార్నివాల్ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.

పర్యావరణ పరిరక్షణ కోసం అవగాహన ఒప్పందం

బంజారాహిల్స్,డిసెంబర్ 12: పర్యావరణ పరిరక్షణలో భాగంగా మరింత మెరుగైన వాటర్ మేనేజ్‌మెంట్, ఇంకుడు గుంతల ఏర్పాటు, వేస్ట్ మేనేజ్‌మెంట్ విధానాలను తమ విద్యా సంస్థలలో అమలు చేసేందుకు బంజారాహిల్స్‌లోని సుల్తాన్ ఉల్ ఉలూమ్ ఎడ్యుకేషన్ సొసైటీ ముందుకు వచ్చి వాటర్‌షెడ్ సపోర్ట సర్వీసెస్ అండ్ యాక్టివిటీస్ నెట్‌వర్క్ (వాసన్) సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఇరు సంస్థల ప్రతినిధులు జాఫర్ జావెద్, వాసన్ సంస్థ డైరెక్టర్ ఎంవీ.రామచంద్రుడు ఈ మేరకు అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశారు. ఒప్పందంలో భాగంగా పర్యావరణాన్ని కాపాడేందుకు అనేక చర్యలు తీసుకోనున్నామని.నీటిని పొదుపుగా వాడుకునేందుకు అత్యాధునిక విధానాలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు వర్షపునీటి సంరక్షణ కోసం పలు చర్యలు తీసుకుంటామని సుల్తాన్ ఉల్ ఉలూమ్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి జాఫర్ జావెద్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ చర్యలు చేపట్టడంతో పాటు విద్యార్థులను కూడా భాగస్వామ్యులను చేస్తామని వివరించారు.

పర్యావరణ పరిరక్షణ కోసం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంటున్న సుల్తాన్ ఉల్ ఉలూమ్ ఎడ్యుకేషన్ సొసైటీ , వాసన్ సంస్థల ప్రతినిధులు

రేపు కురుమల ఆత్మగౌరవ భవనం ప్రారంభం

సమావేశంలో పాల్గొన్న కురుమ సంఘం సభ్యులు

బండ్లగూడ,డిసెంబర్ 12: దొడ్డి కొమురయ్య కురుమ ఆత్మగౌరవ భవన ప్రారంభోత్సవానికి బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి కురుమలు పెద్ద ఎత్తున హాజరు కావాలని కార్పొరేషన్ కురుమ సంఘం అధ్యక్షులు తాండ్ర రమేష్ పేర్కొన్నారు. గురువారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సంధ్యానగర్‌లో కురుమ సంఘం సభ్యులు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రమే ష్ మాట్లాడుతూ ఈ నెల 14న గండిపేట మండలం పరిధిలోని కోకాపేటలో దొడ్డి కొమురయ్య కురుమ ఆత్మగౌరవ భవనం ప్రారంభోత్సవం జరుగుతుందన్నారు. కావు న కార్పొరేషన్ పరిధిలోని కురుమ కులస్తులందరూ తమ కుటుంబ సభ్యులతో కలి సి ఈ కార్యకమానికి విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కురు మ సంఘం సభ్యులు అనంతరాజు ,లక్ష్మణ్,మనోహర్, మల్లేష్ ,పి.రమేష్, ఆంజనేయులు ,విజయ్, కృష్ణయ్య కురుమ,మలేశం కురుమ,సత్యనారాయణ కురుమ,బాబురావు పాల్గొన్నారు.

రోడ్డు పనులు పరిశీలన: జూబ్లీహిల్స్ డివిజన్ ఇందిరానగర్‌లో రూ.18 లక్షలతో చేపట్టిన రోడ్డు పనులను గురువారం కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ పరిశీలించారు. బస్తీవాసులకు ఇబ్బందులు లేకుండా త్వరితగతిన పనులు పూర్తిచేయాలని కార్పొరేటర్ వెంకటేష్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బస్తీనేతలు శంకర్,జ్యోతి, రమణమ్మ,విక్కీ తదితరులు పాల్గొన్నారు. - బంజారాహిల్స్,డిసెంబర్ 12:

విద్యార్థులు క్రీడా రంగంలో ప్రతిభ చాటాలి

హిమాయత్‌నగర్‌లోని ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ హైస్కూల్‌లో జరిగిన సభలో మాట్లాడుతున్న రామచంద్రారెడ్డి

హిమాయత్‌నగర్,డిసెంబర్12: క్రీడా రంగంలో ప్రతిభ కనబర్చి జాతీయ,అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని రిటైర్డ్ మేజర్ జనరల్ రాజేష్ కుంద్రా,ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ డైరెక్టర్ మణికొండ ప్రార్థన విద్యార్థులకు సూచించారు.గురువారం హిమాయత్‌నగర్‌లోని ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ హై స్కూల్‌లో 44వ వార్షిక క్రీడోత్సవాలు అత్యంత ఉత్సవ పూరితంగా జరిగాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే విద్యార్థులు క్రీడలలో రాణిస్తే నాయకత్వ లక్షణాలను పెంచుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి ఆస్కారం ఉంటుందని తెలిపారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసం, ఐక్యత,స్ఫూర్తి, మనో ధైర్యం పెరగడంతో పాటు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు.ఒక సంకల్పంతో ఉన్న త లక్ష్యాన్ని ఎంచుకుని ఎంత కష్టమైనా సాధించుకోవాలని విద్యార్థులకు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఓయూ ప్రొఫెసర్ రాజేష్ కుమార్,సీబీఐటీ మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.రామచంద్రారెడ్డి, స్కూల్ కరస్పాండెంట్ కట్టా ప్రభాకర్ డీన్ రామాంజుల తదితరులు పాల్గొన్నారు.

బోగస్ ఓట్లు తొలగించాలి

జిల్లా కలెక్టర్, ఆర్డీవోకు ఫిర్యాదు

బోగస్ ఓట్లను తొలగించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న గుండాల విశ్వనాథం

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 12 : శంషాబాద్ మండలంలోని నర్కూడ గ్రామ పంచాయతీలో బోగస్ ఓట్లను తొలగించాలని నర్కూడ గ్రా మ నాయకుడు గుండాల విశ్వనాథం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్‌రెడ్డిలను కలిసి వినతి పత్రం ఇచ్చిన్నట్లు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. నర్కూడ గ్రామ పంచాయతీలో 2024 ఓటర్‌లిస్టు డ్రాఫ్టును అధికారులు విడుదల చేశారు. గ్రామ పంచాయతీలోని 12 వార్డులకు గాను 3860 మంది ఓటర్లు ఉండగా అందులో 1000 పైగా బోగ స్ ఓట్లు ఉన్నట్లు తెలిపారు. వాటిపై చర్యలు తీసుకోవాలని కోరగా స్పందించిన జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్‌రెడ్డికి ఆదేశాలు జారీ చేస్తానని హామీ ఇచ్చిన్నట్లు తెలిపారు.

సమగ్ర సర్వే డాటా ఎంట్రీ

ప్రక్రియ పరిశీలన

మైలార్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 12: సమగ్ర కుటుంబ సర్వేలో వచ్చిన ధరఖాస్తుల డాటా ఎంట్రీ ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతుందని చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్న అన్నారు. గురువారం కాటేదాన్‌లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో చేపడుతున్న డాటా ఎంట్రీ ప్రక్రియను సర్కిల్ ఉప కమిషనర్ రవికుమార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి పలు సూచనలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగవంతంగా డాటా ఎంట్రీని చేపడుతున్నామన్నారు. పూర్తైన దరఖాస్తులను ఎప్పటికప్పుడు సర్కిల్ కార్యాలయంలో భద్రపరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది ఉన్నారు.

మెళకువలు పాటిస్తే అధిక దిగుబడులు

ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షులు డా.చిన్నారెడ్డి

వ్యవసాయ యూనివర్సిటీ, డిసెంబర్ 12: ప్రస్తుత వాతావరణ పరిస్థితులకనుగుణంగా ఆయా పంటల్లో యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు పొందవచ్చని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షులు డా. చిన్నారెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ప్రొ. జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.రీసెంట్ అడ్వాన్స్ ఇన్ ప్లాంట్ ఫైథాలజీ ,ఇన్నోవేషన్ అప్రోచ్ ఇన్‌ప్లాంట్ డిసీజ్ మేనేజ్ మెంట్ (ఆర్ఏపీపీఐడీ) అనే అంశంపై రెండురోజుల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.విశ్వవిద్యాలయంతో ఇండియన్ ఫైథో పాథలజికల్ సొసైటీ,(సెంట్రల్ జోన్) దక్కన్ సొసైటీ ఆఫ్ ప్లాంట్ పాథలజీ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమైన కృత్రిమ మేధ ,మిషన్ లెర్నింగ్ వంటి ఆధునిక టెక్నాలజీలను సస్యరక్షణలో వినియోగించుకోవాలన్నారు.ఆహార, పోషక భద్రత కల్పించడంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు తమ వంతుకృషి చేయాలన్నారు.కార్యక్రమంలో తాడెపల్లిగూడెం హార్టికల్చర్ యూనివర్సిటీ వీసీ కె. గోపాల్,హార్టికల్చర్ వీసీ డా. రాజిరెడ్డి, ఎన్జీ విశ్వవిద్యాలయం వీసీ శారదా జయలక్ష్మి తదితరులు పాల్గొని శాస్త్రవేత్తలకు పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాలనుంచి వచ్చిన ప్లాంట్‌పాథలజి శాస్త్రవేత్తలు దాదాపు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యవసాయం- యాంత్రీకరణ సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం బోర్డు ఉపాధ్యక్షుడు డా. చిన్నారెడ్డి తదితరులు

చిన్న కమతాలలో మంచిపంటలు సాగుచేయవచ్చు

ప్రస్తుత వాతావరణ పరిస్థితులకనుగుణంగా ఆయా పంటలలో యాజమాన్య పద్ధతులు పాటించాలని ఐసీఏఆర్ -నార్మ్ డైరెక్టర్ జనరల్ డా.సీహెచ్ శ్రీనివాసరావు అన్నారు. గురువారం నార్మ్‌లో రెండు తెలుగు రాష్ట్రాల షెడ్యూల్డ్ కులాలు, ఉపకులాలకు చెందిన పలువురి రైతులకు సుస్థిర వ్యవసాయం ఆధునిక పద్ధతులు, యాంత్రికరణ తదితర అంశాలపై రెండు రోజుల శిక్షణను ఆయన ప్రారంభించారు.ఆయా ఉపకులాలకు చెందినచిన్న, సన్నకారు రైతులు ప్రస్తుతం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. చిన్న కమతాలు, పెరిగిన పెట్టుబడులు,వాటిని తగ్గించే మెళకువలను ఆయన సూచించారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎమ్ హెడ్ డా.రామసుబ్రహ్మణ్యం,విజయశేఖర్, ప్రిన్సిపాల్ సైంటిస్టు డా.రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న నార్మ్ డైరెక్టర్ డా.శ్రీనివాసరావు తదితరులు

వృద్ధుడు అదృశ్యం

వెంకటయ్య (ఫైల్)

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 12: వృద్ధుడు అదృశ్యమైన ఘటన గురువారం శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కవ్వగూడ గ్రామానికి చెందిన వెంకటయ్య తన చిన్నకొడుకు ముత్యాలు వద్ద ఉంటున్నాడు. గత నెల 22న చిన్నగోల్కొండ గ్రామంలో ఉంటున్న తన పెద్దకొడుకు ఇంటికి వెళ్తున్నట్లు చెప్పి కవ్వగూడ గ్రామం నుంచి బయలుదేరాడు. కానితన పెద్దకొడుకు ఇంటికి వెళ్లలేదు. దీంతో కుటుంబ సభ్యులు వారి బంధువులతో పాటు తెలిసినచోట వెతికారు. అతడి ఆచూకీ లభించలేదు. 20 రోజులైనా తిరిగి రాకపోవడంతో గురువారం కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

వెంగళరావునగర్ డిసెంబర్ 12 : గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన మధురానగర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం మధురానగర్ కాలనీలోని విజ్ఞాన జ్యోతి పాఠశాల సమీపంలో రహదారి పక్కన గుర్తు తెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది అపస్మారక స్థితిలో పడి ఉన్న వ్యక్తిని పరీక్షించారు. అయితే అప్పటికే అతను మృతి చెందినట్లు తెలిపారు.దీంతో మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఆకట్టుకున్న 'పర్పుల్ పాప్ ఆప్' ప్రదర్శన

జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్10లోని బేబీలాన్‌లో 'బి పర్పుల్ పాప్ ఆప్' పేరుతో ఏర్పాటు చేసిన వస్త్ర ప్రదర్శన గురువారం ప్రారంభమైంది.రాష్ట్రంలోని చేనేత వస్త్రకారులతో పాటు యువ డిజైనర్లు రూపొందించిన వస్త్రాలను ప్రదర్శనలో అందుబాటులో ఉంచారు. ఈ ప్రదర్శన ద్వారా సమకూరే ఆదాయాన్ని పేద విద్యార్థుల చదువు కోసం వినియోగించనున్నామని నిర్వాహకులు పైడి సుచరితారెడ్డి, శ్రీజ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
-బంజారాహిల్స్,డిసెంబర్ 12:

ఘనంగా అయ్యప్పస్వామి మహాపడి పూజ

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ ప్రేమావతిపేట్‌లో గురువారం అయ్యప్ప మహాపడి పూజ ఘనంగా జరిగాయి. డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
- మైలార్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 12

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

శంషాబాద్ మండలంలోని వివిధ గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు ఇటీవల బదిలీపై ఇతర మండలాలకు వెళ్లారు. వారికి గురువారం పీఆర్‌టీయూ మండలశాఖ ఆధ్వర్యంలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానించారు. - శంషాబాద్ రూరల్

జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

బండ్లగూడ,డిసెంబర్ 12: జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్‌గౌడ్ పేర్కొన్నారు